ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

గురువారం 03 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8


## 1లక్ష 25 వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్):



జోగులాంబ గద్వాలజిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండలం పరిధిలో కొత్తపాలెం గ్రామానికి చెందిన బి.గనన హరిత తండ్రి బి. రమేష్ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష 25 వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ వడ్డే కృష్ణ, నాయకులు నవీన్ రెడ్డి, నారాయణ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 18 గంటల కరెంటు కోసం కె.టి దొడ్డి మండలంలో రైతుల ఆందోళన







-దిదిదిరైతులకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే.

కేటీ దొడ్డి సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్):

కె. టి దొడ్డి మండలంలోని నందిన్నె సబ్ స్టేషన్ ఎదుట బైఠాయించి వారి వద్ద వ్యవసాయానికి దగ్గర 18 గంటల కరెంట్ డిమాండ్ చేస్తూ రైతులు పెద్దఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయం తెలు సుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వెంటనే నిరసన కార్యక్రమంలో చేరుకొ ని రైతులకు సంఘీభావం తెలిపి రైతులు మాట్లాడి వారి సమస్యను విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ?రైతుల నిరసన తీవ్రతను గుర్తించిన విద్యుత్ శాఖ ఎస్ఈ డిఈ అధికారులు కూడా వెంట నే ధర్నా ప్రాంతానికి వచ్చి పరిస్థి తిని సమీక్షించారు. రైతుల ఇబ్బందిని ప్రత్యక్షంగా తెలుసు కున్న రైతులు కరెంటు వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో కరెంటు ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.రైతులు ఎమ్మెల్యే అధికారులు కరెంటు వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వ డంతో ధర్నాను నిరసన కార్యక్రమం విరమించారు చేసుకున్నారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించి వ్యవ సాయం చేసి రైతు కష్టాలు తెలిసిన నాయకుడు ఎమ్మెల్యే రైతులు ధర్నా చేస్తున్న విషయాన్ని తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులకు తో మాట్లాడి రైతు లేకపోతే రాజ్యం లేదు కాబట్టి రైతులకు కరెంటు 18 గంటల కరెంటు వచ్చే విధంగా కృషి చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రైతుల సమస్యలను పరిశీలించాలి ప్రస్తుతం వర్షాకా లం సమయం కావడంతో రైతులు నాటు వేసుకోవడం జరిగింది రైతులకు నీళ్లు లేక కరెంటు లేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు 18 గంటల కరెంటు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ పనుల కాలం కాబట్టి ఈ ప్రాంతంలోని చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో రైతులు మోటార్ల ద్వారా నీళ్లను పొలాలకు పంపించడం జరుగుతుంది. కొన్ని దగ్గర లో వోల్టేజ్ సమస్య ఉండడంతో కరెంటు సరింగా రావడం లేదు రాత్రి నుండి 12 గంటల కరెంటు ప్రస్తుతం రైతులకు అందించడం జరుగుతుంది వారు 18 గంటల కరెంటు కోడడంతో అధికారులు వెంటనే ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు 18 గంటల కరెంటు వచ్చే విధంగా ప్రయ త్నించాలని కోరారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సరైన సమయంలో వర్షాలు లేక లెనోవా ప్రభావంతో కరువు రైతులకు కుంటల ద్వారా నీళ్లను నిలువ ఉంచి వార పద్ధతిలో దశలవారీగా నీటిని విడుదల చేయడం జరుగుతుంది అదేవిధంగా కరెంటును కూడా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు 18 గంటల కరెంటు అందిస్తే రైతులు అన్నదాతలు బతకడానికి సాధ్యమవుతుంది రైతు అభివృద్ధి చెందితే దేశం కూడా అన్ని రంగాలలో అభివృ ద్ధి చెందుతుందని తెలిపా రు.గంగంపల్లి దగ్గర 50 కేమ్లు విద్యుత్ సబ్టేషన్ కొంత ప్రాబ్లం ఇబ్బందిగా ఉన్నది తో 16 కేమ్లు రైతులకు కరెంటు లేకపోవడం జరుగుతుంది వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొత్త ట్రాన్స్ఫారం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, సర్పంచులు, నాయకులు ఊరుకుందు, యుగేందర్ గౌడ్, రంగారెడ్డి,గోపి, తిక్కన వీరేష్, మహదేవ్, యూత్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన నేరడగం సర్పంచ్, వార్డు సభ్యులు





మాగనూరు, సెప్టెంబర్ 2, ( ప్రజా దర్బార్ ): నారాయణపేట జిల్లా మాగనూరు మండలం నేరడగం గ్రామ సర్పంచ్ దాసరి వెంకటమ్మ తో పాటు నలుగురు వార్డు సభ్యులు, పలువురు ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఈ చేరిక కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా దాసరి వెంకటమ్మ విజయం సాధించారు.అయితే సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది గడిచినా గ్రామంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు జరగకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సర్పంచ్ దాసరి వెంకటమ్మతో పాటు వార్డు సభ్యులు,ఇతర కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, మందిపల్లి గ్రామ సర్పంచ్ రఘు మహి పాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసిం హారెడ్డి, శివరాం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ రైతువేదికలో ఎటీఎమ్ఎ ఆధ్వర్యంలో ఆర్ పిఎల్ రైతులకు శిక్షణ

శ్రీరంగాపూర్, సెప్టెంబర్ 02,(ప్రజాదర్బార్):



వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఎటీఎమ్ఎ) ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ రైతువేదికలో ఆర్ పిఎల్ శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రైతులకు నానో యూరియా,నానో డిఎపి వినియోగం మరియు ప్రయోజనాలు,వరి పంటలో సన్న రకాల (ఫైన్ వెరైటీస్ ) సాగు మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నవత మండల వ్యవసాయ అధికారి హైమావతి ఏఈఓ లు శివ,సాయి రెడ్డి,మల్లేశ్ పాల్గొన్నారు.రైతులు నానో ఎరువులను వ్యవసాయ శాఖ సూచనల మేరకు వినియోగించుకోవాలని,సన్న రకాల వరి సాగులో నాణ్యమైన విత్తనాలు,సమతుల్య ఎరువుల వినియోగం మరియు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని సూచించారు.(ఎటీఎమ్ఎ)ద్వారా నిర్వహిస్తున్న రైతు శిక్షణ కార్యక్రమాలు,క్షేత్ర ప్రదర్శనలు మరియు సాంకేతిక అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హైమావతి కోరారు.

## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**-డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**
**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 02(ప్రజాదర్బార్):**



ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునే ందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయ నిధి, సీఎంఆర్ఎఫ్ జానంపేట గ్రామం శ్రీరంగాపూర్ మండలం వనపర్తి జిల్లా చెక్కులను 1-46500 రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారి గొల్ల ఆంజనేయులు/బక్కన్న అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సిఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం పేదోళ్ల ఆరోగ్యానికి కొండంత ఆసరా గా నిలుస్తుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గం లో పార్టీలకు అతీతంగా మానవతా దృక్పథంతో అందరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానంపేట గ్రామ 9వ వార్డ్ మెంబర్ ఎండీ ఇమ్రాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

**-పెబ్బేరులో ఘనంగా 17వ వర్ధంతి వేడుకలు**

**పెబ్బేర్ సెప్టెంబర్ 02(ప్రజాదర్బార్):**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం పెబ్బేర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల నాయకులు, అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి కౌన్సిలర్లు జమ్మలమ్మ తాటికొండ కృష్ణ భాగ్యలక్ష్మి శివ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కమిటీ సభ్యులు పెబ్బేర్ పట్టణ ఎస్సీ సెల్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత నేత వైఎస్సార్ అని నాయకులు కొనియాడారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 సర్వీసులు,ఫీజు రీయింబర్స్‌మెంట్, పక్కా ఇళ్ల నిర్మాణం వంటి చారిత్రాత్మక పథకాలు ఆయనను ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు నివాళులర్పించారు.

# డాక్టర్ వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**-డిడిడిడిసీసీ వైస్ ప్రెసిడెంట్ రామేశ్వరమ్మ.**

**గద్వాల సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్ ):**





ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతిని పురస్క రించుకొని గద్వాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్ర మంలో వైఎస్సార్ విగ్రహానికి డిసిసి వైస్ ప్రెసిడెంట్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామేశ్వ రమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ లు మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ప్రాజెక్టులు మరియు ఎత్తిపోతల పథకాల ద్వారా ఉమ్మడి రాష్ట్రంలో తాగు, సాగు నీటి కొరత తీర్చిన ఘనత మహానేతకు దక్కుతుందన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ గోవిందు, సత్యం, మాజీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు తుమ్మల నరసింహులు, మురళి, ఇసాక్, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాల శ్రీను, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు గోవిందు, జమ్మిచేడు సతీష్, కురుమన్న, నాగేంద్ర యాదవ్, ధర్మనాయుడు, సుదర్శన్, ఇలియాస్, కౌసర్, రిజ్వాన్, కిఫాయత్, శ్రీనివాస్ యాదవ్, కోప్షన్ మెంబర్ షరీఫ్, రమేష్ రెడ్డి, వీరేష్, మహేందర్, మోయిన్, రామచంద్ర, మేదరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరుల అభివృద్ధి పనులతో పాటు కూలీలకు నిరంతర ఉపాధి కల్పించాలి

**-అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02**





(ప్రజా దర్ )వీబీజీ రామ్ జీ(ఉపాధి హామీ) పథకం కింద గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధి పనులతో పాటు కూలీలకు నిరంతర ఉపాధి కల్పించాలి: అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గోపాల్పేట్ మండలంలోని గోపాల్పేట్, మున్ననూరు గ్రామాల్లో వీబీజీ రామ్ జీ పథకం కింద చేపడుతున్న నీటి కుంట (ఫారం పాండ్) పనులను పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న ఫారం పాండ్ పనుల పురోగతిని అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు చేపట్టిన పనులు, పురోగతి, కూలీల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో మంజూరైన వీబీజీ రామ్ జీ పనులను త్వరితగతిన గ్రౌండింగ్ చేసి పూర్తి చేసేలా లేబర్ మొబిలైజేషన్‌ను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన కూలీలకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను చేపట్టాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ఫారం పాండ్ పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ, ఎంపీడీఓ, ఏపీఓ, వీబీజీ రామ్ జీ అధికారులు, గ్రామస్థులు, కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ వార్డులో సీసీ రోడ్డుకు శ్రీకారం

**అమరచింత సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్)**



పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నగారి ఆదేశానుసారంగ టీజీ టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచనల మేరకు అమరచింత మున్సిపాలిటీ 6వ వార్డులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మంజూరైన రూ.15 కోట్ల నిధుల్లో భాగంగా 6వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది మక్తల్ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అమరచింత పట్టణ ప్రజల ఇబ్బందులను తెలుసుకొని, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్ల పనులను వేగవంతం చేయడానికి కృషి చేశారు. అమరచింత పట్టణాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న డాక్టర్ వాకిటి శ్రీహరి అమరచింత పట్టణ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపాలిటీ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్ , వైస్ చైర్ పర్సన్ ఎస్ రాధ అరుణ్ కుమార్ ,ఐఐజ వనపర్తి జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ , అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి , అమరచింత మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు టి. రవికాంత్ , మాజీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి , ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కమలాకర్ గౌడ్ , 6వ వార్డు కౌన్సిలర్ ఎరుకలి రాములు , 4వ వార్డు కౌన్సిలర్ వనిత ప్రకాశం , 7వ వార్డు కౌన్సిలర్ మాధవి రాజేందర్ , కో-ఆప్షన్ సభ్యులు తోఫిక్ , మణెమ్మ డేవిడ్ , కిసాన్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి , నాగల్ కడుమూరు గ్రామ అధ్యక్షుడు జగన్ రెడ్డి , పామ్ రెడ్డిపల్లె గ్రామ అధ్యక్షుడు బీసీ రెడ్డి తదితర అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా 1000 రోజుల అభివృద్ధి లెక్క ఇదిగో

**. మీ పదేళ్ల లెక్క ఏమిటో చెప్పండి ?**

**-రూ.2,389 కోట్ల అభివృద్ధి.. శ్వేతపత్రంతో లెక్క చెబుతాం!**

**-10 ఏళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?**

**-విపక్షాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి సవాల్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 ( ప్రజా దర్బార్ )





ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రకటించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ. 2,389 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఆరు గ్యారంటీల అమలుకు సుమారు రూ. 1,000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, తమ ప్రభుత్వం 1000 రోజుల్లో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, తమ ప్రభుత్వంపై విమర్శలు చేసే వారు గత పదేళ్లలో ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. "మా 1000 రోజుల అభివృద్ధి లెక్క ఇదిగో.. మీ పదేళ్ల లెక్క ఏమిటో చెప్పండి" అంటూ ప్రతిపక్ష నేతలను నిలదీశారు.

**కేఎల్ఐపై ఎవరి వాటా ఎంత?**

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ ఏమీ చేయలేదంటూ చేస్తున్న విమర్శలను ఎమ్మెల్యే తిప్పికొట్టారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి హయాంలో డీ-5, డీ-8, బుద్ధారం ప్రాంతాల్లో వేల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించేందుకు పనులు జరిగాయని పేర్కొన్నారు. కర్నెతండా, బుద్ధారం, ఖిల్లాఘణపురం బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి సుమారు 45 వేల ఎకరాలకు నీరందించే పనులకు టెండర్లు పూర్తయ్యాయని, 50 శాతం పనులు గతంలో జరిగితే మిగిలిన పనులను తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తామే ప్రారంభించి పూర్తి చేశామని చెప్పుకోవడం సరికాదని, గతంలో చేసిన పనులకు ఇప్పుడు రాజకీయ రంగు పులుముతున్నారని విమర్శించారు. కేఎల్ఐలో 90 శాతం పనులు పూర్తయిన తర్వాత మిగిలిన 10 శాతం పనులు చేసి మొత్తం తామే పూర్తి చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

**"నా డబ్బులు తిన్నాలేదు అంటే వెంకటేశ్వరస్వామి గుడికి రండి"**

తనపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలపైనా ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. "నేను కూలీని.. నా డబ్బులు పందికొక్కులు తిన్నారో లేదో తేల్చుకుందాం. వెంకటేశ్వరస్వామి గుడికి రండి.. నేను వస్తా.. మీరు సిద్ధమా?" అంటూ సవాల్ విసిరారు. తాను భూమి కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనని, ఆ వ్యవహారానికి జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి సాక్షిగా ఉన్నారని చెప్పారు. 39 గుంటల భూమిని ఎవరి పేరున రాసి ఇవ్వమన్నా ఇస్తానని పేర్కొన్నారు. దీనిపై రఘుపతిరెడ్డి మీడియా సమావేశం పెట్టి వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**"వెలిగొండపై పదేళ్లలో ఏం చేశారు?"**

వెలిగొండ ప్రాజెక్టును అడ్డుకోవాలని కోరుతూ గత పదేళ్లలో ఏం చేశారో ప్రతిపక్ష నేతలు సమాధానం చెప్పాలని మేఘారెడ్డి ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి, వెలిగొండ, కేఎల్ఐ ప్రాజెక్టుల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు రూ. 182 కోట్లు చెల్లించామని, అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందని తెలిపారు.

**"ప్రధాన నాయకుడు ఎక్కడ?"**

బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే.. "1000 రోజుల్లో 22 కోట్ల జీతం ఇచ్చాం.. 22 రూపాయల పని చేశారా?" అంటూ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం లోటుపాట్లను సరిచేస్తూ 76 వేల ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వేలాది పాఠశాలలు మూతపడ్డాయని ఆరోపించారు. పింఛన్ల విషయంలోనూ గత ప్రభుత్వాన్ని నిలదీశారు. వయస్సు పరిమితిని 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచింది ఎవరి ప్రభుత్వమో ప్రజలకు తెలుసన్నారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని వారు ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమన్నారు.

**"ప్రజల ముందే లెక్కలు తేల్చుకుందాం"**

డీసీసీ జిల్లా అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలు ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మేధావులమని చెప్పుకునే నాయకులు ప్రజలకు ఎలాంటి దారి చూపుతున్నారో ఆలోచించుకోవాలని అన్నారు. "మీకన్నా మేము మూడు ఆకులు ఎక్కువే చదువుకున్నాం. బూట్లు నాకే వ్యవస్థ ఎవరిదో ప్రజలకు తెలుసు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో అప్పుల చెల్లింపులకు భారీగా నిధులు వెచ్చిస్తూ, ఇరిగేషన్ రంగానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి, కేఎల్ఐ ప్రాజెక్టులను తామే ప్రారంభించి పూర్తి చేశామని చెప్పుకునే ముందు గత పదేళ్ల లెక్క చెప్పాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. వనపర్తి నియోజకవర్గంలో తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని ప్రజల ముందుంచుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్. మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా పార్టీ కార్యవర్గం, కౌన్సిలర్లు, సర్పంచు లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఈర్లదిన్నె గ్రామంలో గ్రామపంచాయతీ, మహిళా సంఘం భవనాలకు భూమిపూజ

అమరచింత సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్):

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్యశాఖ, క్రీడలు, యువజన శాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా, తెలం గాణ రాష్ట్ర టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు. అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామంలో గ్రామపంచాయతీ భవ నం మరియు మహిళా సంఘం భవనాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనం గా నిర్వహించడం జరిగింది, గ్రామపంచా యతీ భవనం నిర్మాణానికి 20 లక్షలు, మహిళా సంఘం భవనం నిర్మాణానికి 10 లక్షల నిధులు మంజూరు కావడంతో మొ త్తం 30 లక్షల వ్యయంతో అభివృద్ధి పనుల కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం మరియు మహిళా సం ఘం



భవనాలకు నిధులు మంజూరు చేయి ంచిన తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకి టి శ్రీహరి కి ఈర్లదిన్నె గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ణజజ జిల్లా కార్యదర్శి రమేష్ ముది రాజ్ , అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టి. రవికాంత్ , అమర చింత మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఎస్. రాధ అరుణ్ కుమార్ అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కేజీ మహేం దర్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ కమలాకర్ గౌడ్ , కోఆప్షన్ సభ్యులు తోఫిక్ , ఈర్లదిన్నె సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి , ఉపసర్పంచ్ మోరెడ్డి లక్ష్మి వెంకట్ రెడ్డి , గ్రామ అధ్యక్షుడు మోరెడ్డి వెంకట్ రెడ్డి , మాజీ సర్పంచ్ చుక్క చిన్న ఆశి రెడ్డి గ, మాజీ ఉపసర్పంచ్ మురడి ఉషా రెడ్డి , చింతరెడ్డిపల్లె సర్పంచ్ రామేశ్వరమ్మ వెంకట్ రెడ్డి , ఎక్స్ రోడ్ సర్పంచ్ విజయభారతి రాము , ఉపసర్పంచ్ భాస్కర్ రెడ్డి , మహిళా సంఘం అధ్యక్షురాలు చుక్క అంజనమ్మ , మేకలి రామలక్ష్మణమ్మ , మురెడ్డి శ్రీనివా సులు , వార్డు సభ్యులు శ్రీనివాసులు , చుక్క లింగారెడ్డి , పరిగి సహదేవమ్మ , సాకలి ముని అప్ప , కురువ శివలింగమ్మ కుంచె రవి , మురెడ్డి దామోదర్ రెడ్డి తదితర అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

వెల్దండ సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్)



దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని వెల్దండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం వైఎస్ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ భూపతి రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైఎస్ఆర్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఎన్నటికీ మరువలేనివన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి ఉచిత వైద్యం నిర్ణయాలతో వారి జీవితాల్లో పెనుమార్పులు తీసుకొచ్చిన ఘనత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలొ జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్ పర్వాత్ రెడ్డి పుల్లయ్య తిరుపతిరెడ్డి ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ కృష్ణ ముదిరాజ్ మల్లేష్ భారత్ గౌడ్ రషీద్ శ్రీనివాస్ పంతులు నాయక్ తదితరులు ఉన్నారు.

# మహిళలు పారిశ్రామిక రంగంలో ఎదిగేందుకు 'వీ హబ్' 'ర్యాంప్





**-ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం' చక్కటి అవకాశం**

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (ప్రజా దర్ )

మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించి ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ ఆధ్వర్యంలోని వి-హబ్ సౌజన్యంతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 'ర్యాంప్--ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించి ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకునేందుకు 'ర్యాంప్--ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం' చక్కటి అవకాశమని తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న శిక్షణ, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ సహకారం, ఇతర ప్రోత్సాహకాలను వినియోగించుకొని తమ ఉత్పత్తులకు మంచి మార్కెట్ అవకాశాలను సృష్టించుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.వీ హబ్ సీనియర్ డైరెక్టర్ జాహీద్ అక్తర్ షేక్, డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు, కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త సహకారంతో 'ర్యాంప్' పథకం అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న సూక్ష్మ, చిన్న తరహా వ్యాపార సంస్థలను మరింత వేగంగా అభివృద్ధి చేయడం, వాటి సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమం కింద ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం, అవసరమైన సహకారం అందిస్తారని వివరించారు. జౌళి, ఆహార శుద్ధి, తయారీ, చేతివృత్తులు, హస్తకళలు తదితర రంగాల్లోని వ్యాపార సంస్థలకు ప్రోత్సాహం కల్పిస్తారని తెలిపారు.వ్యాపార నిర్వహణ నైపుణ్యాల పెంపు, ఉత్పత్తుల నాణ్యత మెరుగుదల, కొత్త ఉత్పత్తుల రూపకల్పన, బ్రాండింగ్, మార్కెటింగ్ వంటి అంశాల్లో అవసరమైన సహకారం అందిస్తారని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణ అనుసంధానం కల్పించడంతో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులతో వ్యక్తిగత మెంటరింగ్ అందించి మహిళల వ్యాపారాలను మరింత లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తారని తెలిపారు.సదస్సులో స్థానిక మహిళ పారిశ్రామికవేత్తలకు సంబంధించిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందేందుకు ఆసక్తి చూపిన మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రామ మహేశ్వర్, ఆర్ సెటి డైరెక్టర్ అనిల్, అడిషనల్ డి ఆర్ డి ఓ, సంబంధిత శాఖల అధికారులు, వి-హబ్ ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు

అమరచింత సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్):

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్యశాఖ, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా, తెలంగాణ రాష్ట్ర టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచనల మేరకు,అమరచింత మండల కేంద్రంలోని ఈర్లదిన్నె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలం సేవలందించిన మహానీయుడని, ప్రజల మన్ననలు మరియు ఆశీస్సులు పొందిన ప్రజానాయకుడని, ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ , అమరచింత




మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టి. రవికాంత్,అమరచింత మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఎస్. రాధా అరుణ్ కుమార్ , కోఆప్షన్ సభ్యులు తోఫిక్ , అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ కమలాకర్ గౌడ్ , ఈర్లదిన్నె సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి , ఉప సర్పంచ్ మోరెడ్డి లక్ష్మి వెంకట్ రెడ్డి , గ్రామ అధ్యక్షుడు మోరెడ్డి వెంకట్ రెడ్డి , చుక్క చిన్నఆశిరెడ్డి , మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్ మురడి ఉషారెడ్డి , చింతరెడ్డిపల్లె సర్పంచ్ రామేశ్వరమ్మ వెంకట్ రెడ్డి , ఎక్స్‌రోడ్ సర్పంచ్ విజయ భారతి రాము , ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి , మహిళా సంఘం అధ్యక్షురాలు చు క్క అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే మేకలి రామలక్ష్మణ మ్మ , మురెడ్డి శ్రీనివాసులు , ఈర్లది న్నె వార్డు సభ్యులు శ్రీనివాసులు , చుక్క లింగారెడ్డి , పరిగి సహదే వమ్మ , సాకలి మునియప్ప , కురువ శివలిం గమ్మ , కుంచె రవి , మురెడ్డి దామోదర్ రెడ్డి , అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహిపాల్ , శ్రీరామ్ నరేష్ యాదవ్ , రాఘవేంద్ర , కార్తిక్ , చిన్న వెంకటయ్య , మేకల ఆంజనేయులు , మూరెడ్డి హనుమంతు , మూరెడ్డి వెంకట రాములు , ఎం. నరసింహులు , పోస్ట్ నారాయణ , మూరెడ్డి ఉషిరెడ్డి , గద్వాల శీర్ , హనుమంతు , మంగ బుచ్చన్న మూరెడ్డి ప్రభాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సద్దలోనిపల్లిలో నేటి నుంచి స్వయంభు శ్రీకృష్ణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



మల్దకల్ సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్) :



జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీ కృష్ణస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 4 నుండి 6 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగనున్న ఈ ఉత్సవాలకు ఆలయ అర్చకులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు మరియు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.మూడు రోజుల ఉత్సవాల వివరాలు:సెప్టెంబర్ 04 శుక్రవారం – రాత్రి 12:05 గం.లకు – శ్రీ కృష్ణస్వామి జన్మదిన వేడుకలు శ్రీకృష్ణ జననంసెప్టెంబర్ 05 శనివారం – రాత్రి 11:45 గం.లకు – ఉట్లోత్స వం, రాత్రి 12:05 గం.లకు – రథోత్సవం సెప్టెంబర్ 06 ఆదివారం – సా. 5:00 గం.లకు – పల్లకీ సేవ, రా. 7:00 గం.లకు – బ్రహ్మోత్సవ వేడుకలు ముగింపు. ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహకారం అందిం చాలని, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేసిన

**-సర్పంచ్ మంజుల...**

అయిజ సెప్టెంబర్ 02,(ప్రజా దర్బార్):



విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమానత్వ భావన పెంపొందించడంతో పాటు పాఠశాల పట్ల ఆసక్తిని పెంచేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను బుధవారం అయిజ మండలం ఈడిగోనిపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మంజుల విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియో గం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ శకుంతలమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడేసాబ్ యాదవ్, వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ తాయప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేమిటో చెప్పాలి

**-బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలకు దూరంగా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శలా?**
**-డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 ( ప్రజా దర్ )

కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల ప్రజాపాలనను విజయవంతంగా కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన 1000 రోజులైనా సందర్భంగా నియోజకవర్గంలోని ఖిల్లా ఘనపురం మండల పరిధిలో సోలిపూర్ నుంచిఖిల్లా ఘనపురం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది. భారీ బైక్ ర్యాలీలో వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి, శాసనసభ్యులు మేఘా రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసీసీ చీఫ్, శివసేన రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ నేతలు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోని వారు.. ఇప్పుడు ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్లు నటించడం విడ్డూరంగా ఉందని అన్నారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారో బీఆర్ఎస్ నేతలు ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని శివసేన రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన గత పాలనపై ప్రజలు ఇప్పటికే తమ తీర్పును ఇచ్చారని,



అయినా వాస్తవాలను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో ఆ పార్టీ నేతలు ప్రజలకు వివరించాలని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరిపై ప్రజలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని పాలన సాగిస్తోందని శివసేన రెడ్డి తెలిపారు. పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులే తమకు ప్రజల నుంచి మరింత బలాన్ని తీసుకొస్తున్నాయని



అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం. విమర్శలు చేసే ముందు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారో చెప్పాలి" అని శివసేన రెడ్డి స్పష్టం చేశారు. విద్యా, వైద్యం, సంక్షేమం కి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ యొక్క సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నవనీత, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, ఓ బి సి నాయకులు నందిమల్ల చంద్రమౌళి,యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్ నాయుడు, పాండు సాగర్, హై ఎన్ ఎస్ యు ఐ నాయకులు జస్వంత్, రోహిత్, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



కల్వకుర్తి సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్)

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కల్వకుర్తి పట్టణంలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుస్తకాల రాహుల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు వైఎస్ఆర్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఎన్నటికీ మరువలేనివన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి నిర్ణయాలతో వారి జీవితాల్లో పెనుమార్పులు తీసుకొచ్చిన ఘనత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, సీనియర్ నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్, నాయకులు వర్కాల భాస్కర్ రెడ్డి, శివప్రసాద్,పసుల రమాకాంత్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, నాయకులు బాలు నాయక్, దామోదర్ రెడ్డి, బంగారి, సోఫి,ముత్యాలు, జహంగీర్,భాస్కర్, ముక్తాదర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# గుండూర్‌లో వై.ఎస్.వర్ధంతి

కల్వకుర్తి సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్)

కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసినాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి డాక్టర్ వైఎస్సార్ చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ముఖ్యంగా ఉచిత విద్యుత్ మరియు ఋణ మాఫీ వంటి పథకాలతో రైతుల జీవితాల్లో మార్పు తీసుకు రావడమే లక్ష్యంగా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చిన మహానేత వైఎస్సార్ అని వారు కొనియాడారు.పేదలు, రైతులు, కూలీలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతరపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ గోరటి వెంకటయ్య, వార్డు మెంబర్లు పోతుగంటి అశోక్, మెంట జంగమ్మ, నాయకులు సురభి రామేశ్వరరావు, నంబి శంకర్,శ్రీనివాస్ రెడ్డి, మెంట బీమయ్య, తుంగభద్ర వెంకటయ్య, కుమ్మరి రవి, శ్యామ్ సుందర్ గౌడ్, నంబి వీరయ్య, నంబి వెంకటయ్య, భాషమోని వెంకటయ్య, మొగిలి రమేష్, పోతుగంటి జంగయ్య, మెంట పరమేష్, మంగ శ్యామ్, కనుగుల పాండు తదితరులు పాల్గొన్నారు



# మోసపూరితమైన మాటలతో పాలనలో







-కొచ్చి అసత్యాలు అబద్ధాల మీ పాలన
-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (ప్రజా దర్ )

కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఆగం అవుతాము అన్న కె.సి.ఆర్ మాట నిజమైంది.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ రెడ్డికి పాలించే నైతికత లేదు కె.సి.ఆర్ పాలన రావడం తథ్యం... సంక్షేమం సాగడం ఖాయం సింగిరెడ్డి.నిరంజన్ రెడ్ కాంగ్రెస్ 1000రోజుల పాలన వైఫల్యంపై మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి సమరభేరి మోగించారు.రాజీవ్ చౌరస్తాలో జరిగిన నిరసన సభలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఆగం అవుతాము అన్న కె.సి.ఆర్ మాట నేడు నిజమైంది అని అన్నారు.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాలించే నైతికత లేదని దుయ్యబట్టారు. కె.సి.ఆర్ సంక్షేమ పాలన మళ్ళీ రావడం తథ్యం అని సుభిక్షంగా పాలన సాగడం ఖాయమని ప్రజలు అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెల్లువలా తరలివచ్చిన మహిళలను చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం దినాలు దగ్గర పడ్డాయన్న ఖచ్చితంగా చెప్పగలనన్న ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు, 420హామీలు,11డిక్లేషన్లు ఒక్కటిగా వివరిస్తూ అమలు జరిగాయని మహిళలను ప్రశ్నిస్తే లేదు లేదు అని ముక్తకంఠంతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ తెచ్చి అభివృద్ధి నీ అగ్రభాగములో నిలిపిన కె.సి.ఆర్ గారిని తూలనాడడం రేవంత్ రెడ్డికి తగదని హెచ్చరించారు.

**ముఖ్యాంశాలు....**

ప్రజలకు అండగా మేము ఉంటాం అధైర్యపడొద్దు. భారీ ఫ్లెక్సి ప్రదర్శన.సభాస్థలిలో ప్రదర్శించిన కాంగ్రెస్ పార్టీ చెందిన మోసపు హామీలు వివరిస్తూ 420ఫీట్లు భారీ ఫ్లెక్సి సభికులను విశేషంగా ఆకర్షించింది 6గ్యారంటీలు, 420హామీలు,11డిక్లరేషన్లు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డి బాగోతాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించడంతో మహిళలు ఉద్వేగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ చెడిన మోసపు హామీలు తలుచుకొని శాపనార్థాలు పెట్టారు.జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాకిటి. శ్రీధర్,రమేష్ గౌడ్,బి.లక్ష్మయ్య, నందిమల్ల. అశోక్, లక్ష్మారెడ్డి, కృష్ణా నాయక్, గంధం. పరంజ్యోతి, రాజానగరం. విజయ్ కుమార్, వెంకట్ సాగర్, కె.మాణిక్యం, వనం. రాములు, రాళ్ళ.కృష్ణయ్య, వెంకట స్వామి, ఏం.తిరుపతయ్య, మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం .తిరుమల్, నాగన్నయాదవ్, బండారుంకృష్ణ, కాగితాల.లక్ష్మీనారాయణ, కౌన్సిలర్స్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి,మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్,స్వాతి హరిబాబు,శంకరమ్మ బాబు నాయక్,ఏర్వ.అరుణ శ్రీనివాసులు, శిరీష రమేశ్ గౌడ్, హేమంత్ ముదిరాజ్, ఇమ్రాన్, రఘువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,సర్పంచులు శోభా,నాగమ్మ,కవితా నాయక్,షెమీం బేగం, జమ్ములమ్మ, నాయకులు ఏం.వేణుగోపాల్, పలుస. శంకర్ గౌడ్,నందిమల్ల. రమేష్, గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి, బొబ్బిలి. ప్రేమ్ కుమార్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల. రాము, మంద. రాము, సిరిగిరి. మన్నెం, బాలరాజు వాల్మీకి, శిరీవాటి.శంకర్, అలీమ్, నందిమల్ల.సుబ్బు,తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ లెఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించిన అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

అమరచింత సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్):

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్యశాఖ, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా, తెలం గాణ రాష్ట్ర టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచనల మేరకు భూత్పూర్ లెఫ్ట్ కెనాల్ పరిధిలో జరుగుతున్న పనులను అమరచి ంత కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పరిశీలించారు.భూత్పూర్ లెఫ్ట్ కెనాల్ పరిధిలోని ధర్మాపూర్, మస్తీపూర్, అమర చింత, నాగల్ కడుమూర్, పిన్నంచర్ల గ్రామా లకు సాగునీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయా న్ని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కెనాల్‌లో భారీగా జమ్ము, పూడిక పేరుకు పోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడిన నేపథ్యంలో, వెంటనే స్పందించిన ప్రభుత్వం హిటాచీ యంత్రాల ద్వారా




జమ్ము, పూడిక తొలగింపు పనులను ప్రారంభించింది.ఈ సందర్భంగా అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సంబంధిత అధికారులతో చర్చించి, కెనాల్‌లో జమ్ము, పూడిక తొలగింపు పనులు సక్రమంగా జరుగుతున్నాయా నీటి ప్రవా హం కాలువల ద్వారా ఎలాంటి ఆటంకం లేకుండా సాగుతుందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల సాగునీ టి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటాం అని నాయకులు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం సాగునీరు ప్రతి పొలానికి చేరే వరకు నిరంతరం కృషి చేస్తాం ఈ కార్యక్రమంలో అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి , అమరచింత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టి. రవికాంత్ , అమరచింత మున్సిపాలిటీ చైర్‌పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్ , మార్కెట్ డైరెక్టర్ కమలాకర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితకు జ్ఞానపీఠాలు లైబ్రరీలు

-స్వశక్తితో గ్రంథాలయం ఏర్పాటు చేసిన నిర్వాహకులు

కొత్తకోట సెప్టెంబర్ 02 (ప్రజాదర్బార్);



విద్యార్థుల భవితకు జ్ఞానపీఠాలు లైబ్రరీలని,పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెంపొందుతుందని,పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని వనపర్తి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ టి. వినోద్ కుమార్ అన్నారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీపీ మండల్ లైబ్రరీ ఢ స్టడీ హాల్ ను బుధవారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ఆత్మీయంగా మాట్లాడుతూ. తన చిన్ననాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకుంటూ.. చదువును అలవాటుగా మార్చుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలనిసూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం, అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉండటం ఎంతో ప్రయోజనకరమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్వశక్తి తో గ్రంథాలయం, స్టడీ హాల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన సుతారి విజయ్ కుమార్, ముంత శివశంకర్ యాదవ్, గౌనికాడి రాములు యాదవ్, నత్తి సుధాకర్ మహారాజ్ను అదనపు కలెక్టర్ అభినందించారు. సమాజంలో యువతకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, బోయెజ్, మేస్త్రి శ్రీను, కృష్ణారెడ్డి, పెంటన్న యాదవ్, సుభాష్, గట్టు యాదవ్, కురుమూర్తి, రాములు, వెంకటేష్, నాగరాజు,భాస్కర్, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూగ రోదన..ఆగని రవాణా



కృష్ణ సెప్టెంబర్ 02(ప్రజాదర్బార్)

కృష్ణ మండలంలో మూగజీవాలను నిబంధనలకు విరుద్ధంగా ఒకే వాహనంలో కుక్కి తరలిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్న వాహనంలో ఐదు మూగజీవాలను ఎక్కించి, తలుపులు మూసివేసి సుదూర ప్రాంతాలకు తీసుకెళ్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఇలాంటి ఘటనలపై అధికారులు స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.. రక్తదాన శిబిరం



కొత్తకోట, సెప్టెంబర్ 02 (ప్రజాదర్బార్): జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో జనసేన నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక నాయకులు శ్యామ్, రాములు సాగర్ల ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిబండ రవీందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేయడం అంటే ఒక వ్యక్తికి ప్రాణం పోయడమేనని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన జనసైనికులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవరకద్రనియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు తీసుకెళ్తామని గుడిబండ రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గోపే లక్ష్మీనా రాయణ, శరత్ గౌడ్, శ్యామ్, రాములు, కేశవ్, ఆంజనేయులు, చంద్రశేఖర్ గౌడ్, చంద్రశేఖర్, నరసింహ, అరవింద్, అనిల్, మల్లేష్, చందు, శ్రీను, రాము , పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా 17వ వర్ధంతి వేడుకలు

మదనాపురం సెప్టెంబర్ 02 (ప్రజా దర్బార్)



మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, జననేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ?మండల పార్టీ అధ్యక్షులు శ్రీ జనుంపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహానేత వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువనాయకులు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలలో సుంకి రెడ్డి

కల్వకుర్తి సెప్టెంబర్ 02( ప్రజా దర్బార్ ) వంగూరులో నిర్వహిస్తున్న శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం నాడు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బ్రహ్మోత్సవాలకు హాజరై శ్రీ గెల్వలాంబ అమ్మవారిని దర్శించుకు న్నారు, అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన సుంకిరెడ్డి రాఘవేం దర్ రెడ్డిని ఆలయ



అర్చకులు, నిర్వాహకు లు గారికి ఘన స్వాగతం పలికి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భ ంగా మాట్లాడు తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడు తూ గెల్వలాంబ మాత ఆశీ స్సులు ప్రజలందరిపై సదా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకుంటూ, అమ్మవారి బ్రహ్మోత్సవాలకు తనను ఆహ్వా నించిన అమ్మవారి దర్శన భాగ్యం కల్పిం చిన ఆలయ కమిటీ సభ్యుల కు సుంకిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నకిరమోని శేఖర్, వైస్ చైర్మన్ మురళీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడె ంట్ రమేష్, సీనియర్ నాయకులు మల్లేష్, సుమన్, చక్రవర్తి, సురే ష్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులకు అత్యవసర వైద్య సహాయం

-దిదిదిజిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్ ): జిల్లాలో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులకు అత్యవసర వైద్య సహాయం పొందడానికి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.వెన్నెముక సంబంధిత సమస్యలు, రక్త మార్పిడి అవసరమయ్యే పరిస్థితులు, కండరాల క్షీణత, సికిల్ సెల్ అనీమియా, మంచా నికే పరిమితమైన దివ్యాంగులు, హీమోఫీ లియా తదితర తీవ్రమైన అనారోగ్య సమ స్యలతో బాధపడుతున్న అర్హత కలిగిన దివ్యాంగులు అత్యవసర వైద్య సహాయం, ఔషధాల కొనుగోలు, ఎస్కార్ట్/అటెండెంట్ సహాయం, ఇతర అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వ



సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నంబర్ జి -33లో ఉన్న మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు సదరం సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం/రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారుల వైద్య పరిస్థితిని సంబంధిత మెడికల్ బోర్డు ద్వారా మూల్యాంకనం చేయించడం జరుగుతుందని, మెడికల్ బోర్డు నివేదిక ఆధారంగా అర్హత కలిగిన వారికి ఆర్థిక సహాయం, అత్యవసర వైద్య సహాయం, ఔషధాల కొనుగోలుకు మరియు ఎస్కార్ట్/అటెండెంట్ సహాయం తదితర అవసరమైన సహాయాన్ని మంజూరు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.

# రాహుల్ గాంధీ పై కేసును రద్దు చెయ్యాలి

-టి.రఘు ప్రసాద్ మాజీ ఎంపీపీ

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 ( ప్రజా దర్ )



లోకసభ లో కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై నమోదైన కేసును నిరసిస్తూ పెద్దమందడి మాజీ ఎంపీపీ టి.రఘు ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాఖండ్ లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించిన బిజెఆర్, ఆర్ఎస్ఎస్ నేతలు దళితుల పక్షాన మాట్లాడిన రాహుల్ గాంధీ పై కూడ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయించారని ఆరోపించారు. అధికార బలంతో బిజెపి, కాంగ్రెస్ అధినేతలపై అనుచిత చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. వెంటనే ఎఫ్ఐఆర్ ను రద్దు చేయాలని లేనిపక్షంలో దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేని బిజెపి వక్రమార్గంలో చర్యలు తీసుకుంటుందని విమర్శించారు. ప్రజల పక్షాన గళమెత్తే రాహుల్ గాంధీకి దేశ ప్రజలంతా అండగా ఉన్నారన్నారు. బిజెపి ప్రభుత్వం దురుద్దేశాపూర్వకంగా ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి తిరుగు లేకుండా చూసుకోవాలని చూస్తుందని దీన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఈ విధానాలు మార్చుకోవాలంటూ వారు హితవు పలికారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేత

కల్వకుర్తి సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్ ) కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు పట్టా, ప్రొసీడింగ్ పత్రాలను ఇంటి యజమానులకు సర్పంచ్ కొమ్మ గోని రాజేశ్వరి రవిగౌడ్ అందించారు కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి ఎముక రవి వార్డు సభ్యులు గుమ్మకొండ నాగమణి మహేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాప మల్లయ్య హనుమాన్ దేవాలయం కమిటీ వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి, చిక్కొండ వెంకటయ్య, సురేందర్,తాడెం పుల్లయ్య, శ్రీశైలం, శివ,సాయి, గోపాల్, డి.యాదయ్య, సత్యనారాయణ మంగళ్ నరసింహ,జంగయ్య పాల్గొన్నారు.

